SCR. సర్వోన్నత న్యాయస్థాననివేదికలు 28

ఒరిస్సా రాష్ట్రం
వర్సెస్
మదన్ గోపాల్ రుంగ్తా.

1952
అక్టోబర్, 25

------

ఒరిస్సా రాష్ట్రం
వర్సెస్
అర్జున్ లధా

------

ఒరిస్సా రాష్ట్రం
వర్సెస్
మాల్కమ్ ఆంగస్ తుల్లాక్

------

ఒరిస్సా రాష్ట్రం
వర్సెస్
మహుమద్. సిరాజుద్దీన్ మరియు ఇతరులు

------

ఒరిస్సా రాష్ట్రం
వర్సెస్
ఎస్. లాల్

[హరీలాల్ కనియా,ప్రధాన న్యాయమూర్తి., పతంజలి శాస్త్రి, ముఖర్జీయా,దాస్ మరియు చంద్రశేఖరా అయ్యర్, న్యాయమూర్తులు.]

భారత రాజ్యాంగము , ఆర్టికల్ 226-సివిల్ దావా దాఖలు పెండింగులో ఉండి కక్షిదారులు హక్కులు నిర్ణయించకుండా రిట్ ల లోమద్యంతర ఉపశమనం మంజూరు-చట్టబద్ధత .

సివిల్ ప్రొసీజర్ కోడ్ , సెక్షన్ 80 క్రింద నోటీసు తేదీ నుండి 60 రోజులు ముగిసిన తర్వాత దావా దాఖలు చేయజాలని కారణంగా పెండింగులో వున్న కేసుల కారణంగా, మధ్యంతర ఉపశమనం

మాత్రమే మంజూరు ప్రయోజనం కొరకు , రాజ్యాంగములోని , ఆర్టికల్ 226 క్రింద హైకోర్టు ఆదేశమివ్వజాలదు. మధ్యకాలంలో కోర్టుచే రక్షింపబడితేగాని , దరఖాస్తు దారుడు కోలుకోలేని నష్టాన్ని చవిచూడవచ్చును.

ప్రాథమిక హక్కులు అమలు తప్ప వేరు ప్రయోజనాలకు ఆర్టికల్ 226 క్రింద రిట్ జారీ చేయగల్గినా, దానికి ముందు జరిగిన దాని సందర్భాన్ని , ఆర్టికల్ యొక్క ముగింపు పదములను చదవాలి మరియు ఈ ఆర్టికల్ క్రింద హక్కు ఉండుట అనేది , కోర్టు యొక్క న్యాయ అధికారపరిధి వినియోగానికి పునాదిలాంటిది.

దావా లేక న్యాయ ప్రక్రియ లోని అతని హక్కుల అంతిమ నిర్ణయము పైన కక్షిదారునికి అసలు ఉపశమనం మంజూరు చేయ వచ్చును, మధ్యంతర ఉపశమనం అసలు ఉపశమనంకు సహాయంగా మరియు అనుబంధంగా మాత్రమే మంజూరు చేయవచ్చు.

## సర్వోనత న్యాయస్థానము యొక్క నివేదికలు

సివిల్ అప్పీలేట్ అధికార పరిధి : కేసు నెంబర్లు 300 నుండి 304/1951
మిస్లేనియస్ జుడీషియల్ కేసులు నెంబర్లు 126 ,127,128,129 మరియు 130/1951లో ఒరిస్సా హైకోర్టు 2వ తేదీ ఆగష్టు , 1951 నాటి తీర్పు ( రే సి.జె. మరియు నరసింహం , జె) నుండి భారత రాజ్యాంగము, ఆర్టికల్ 132(1) క్రింద అప్పీళ్లు
ఎమ్.సి.సెటల్వాడ్ , ఇండియా అటార్నీ జనరల్ (ఆయనతో జి.ఎన్.జోషి) అప్పీలు దారుల కొరకు అన్ని అప్పీళ్ళలో
ఎమ్ .సి.చటర్జి( ఆయనతో హెచ్.జె.ఉమ్రిగర్ మరియు ఎ.ఎన్.రాయ్) కేసు నెం.300/1951 లో ప్రతివాది కొరకు.
రోషన్ లాల్ , కేసు నెంబర్లు 301 మరియు 304 లో ప్రతివాది కొరకు
ఎన్.సి.చటర్జీ (ఆయనతో ఎ.ఎన్.రాయ్) కేసు నెం.302/1951 లో ప్రతివాది కొరకు
ఎన్.సి.చటర్జీ (ఎ.ఎన్.రాయ్ మరియు ఎ.ఎన్.సిన్హా ఆయనతో పాటు) కేసు నెం.300/1951 లో ప్రతివాది కొరకు
25 అక్టోబర్ , 1951 కోర్టు తీర్పు చెప్పినది:

కనియా , ప్రధాన న్యాయమూర్తి:- భారత రాజ్యాంగము ఆర్టికల్ 226 కింద కోర్టు నుండి మాండమస్ మరియు/లేక ఆదేశములు పొందుటకు , ప్రతి అప్పీళ్లలో ప్రతివాదిచే వేయబడిన ఐదు పిటిషన్లో ఒరిస్సా హై కోర్టు తీర్పు నుండి ఈ ఐదు అనుబంధ అప్పీళ్లు .

ప్రతివాదులలో ఒక్కొక్కరు , 1941 మరియు 1949 మధ్య కియోంజర్ పాలకుని నుండి అతను గనుల లీజు తీసుకోడానికి అంగీకరించినట్లు మరియు సదరు ప్రాంతం స్వాధీనం చేసుకున్నట్లు ఆరోపించారు. పిటిషనర్లలో కొందరు గనుల అభివృద్ధి కొసం వారు డబ్బును వెచ్చించినట్లు మరియు ఆ పని కోసం యంత్రాలను అమర్చారని ఆరోపించారు. 1947 కు ముందు నమోదిత లీజు ఏ ప్రతివాది పక్షాన లేదనేది అందరి వాదన. 14 డిసెంబర్, 1947 లో కియోంజర్ పాలకుడు, భారత డోమినియన్ తో విలీన ఒప్పందం కుదుర్చుకున్నాడు మరియు 1 జనవరి , 1948 నుండి స్టేటు భారత డొమినియన్ లో విలీనమైంది. విలీన ఒప్పందం సంతకం చేసిన తర్వాత పాలకుడు, 27.12.1947 న ఈ అప్పీళ్లలోని ప్రతివాదులకు నమోదైన లీజులను ఇచ్చెను. 23.03.1948 తేదీ భారత ప్రభుత్వ నోటిఫికేషన్ నెం.172/1బి తో చదువబడు , 1949 ఎక్స్ట్రా ప్రావిన్షియల్ జురిస్డిక్షన్ ఏక్టు , సెక్షన్ 4 క్రింద ప్రధానం చేయిబడిన అధికార వినియోగంలో , సదరు లీజులు చెల్లవని మరియు దానికి బద్దులు కాదని ప్రకటిస్తూ 08.06.1949న ఒరిస్సా ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసెను. ఈ కట్టుబాట్లు సహేతుకం కాదు మరియు చెల్లవు అనే కారణంగా స్పష్టంగా రద్దు చేయబడింది. ఆ తర్వాత , ఇతరులతో పాటుగా ప్రతివాదులు లీజులు ఇవ్వవల్సిందని ఒరిస్సా ప్రభుత్వాన్ని సంప్రదించారు మరియు గనులలో పని చేయడానికి, నవంబరు, 1949 లో వారికి తాత్కాలిక అనుమతులను ఒరిస్సా ప్రభుత్వం ఇచ్చేను. కానీ 03.07.1951లో , తాత్కాలిక అనుమతులను రద్దు చేస్తూ సంబంధిత గనులకు చెందిన ఆస్తులను పక్షం రుజులలోగా తొలగించాలని ప్రతివాదులను ఆదేశించారు. ఆతర్వాత, 8వ తేదీ జూన్ మరియు 3వ తేదీ జులై నోటీసులను ఉపసంహరించుకోవాలని కోరుతూ ఒరిస్సా రాష్ట్రముపై మాండమస్ రిట్ లేదా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ, మరియు చర్య తీసుకోకుండా లేక దానికి అదే ప్రభావానికి , ప్రతివాదులు పిటిషన్లను దాఖలు చేశారు.

పక్షకారుల వాద ప్రతివాదాలను కోర్టు గమనించిన మీదట మరియు ఒరిస్సా రాష్ట్రము అనుమతులను రద్దు చేసిందని ప్రభుత్వ చర్యగా స్వాధీనం చేసుకోవాలనుకుంటుందను వాదనను తిరస్కరిస్తూ "ప్రభుత్వం ఆధారపడిన రద్దు చట్టం , పిటిషనర్లకు అనుమతించిన గనుల లీజులకు వర్తిస్తుందా లేక బదులుగా , లీజులో పేర్కొన్న కాలపరిమితికి ముందు రద్దు చేయడానికి , రాష్ట్రానికి చట్టంలో హక్కుందా" అను ప్రశ్నను సంధించింది. తాత్కాలిక అనుమతుల (పర్మిట్లు) దాని నుండి

వచ్చు వాదనిషేధము (ఎస్టోపెల్) యొక్క అంగీకారముపై ఆధారపడిన రాష్ట్ర ప్రభుత్వం యొక్క వాదనను పురస్కరించుకుని ప్రధాన న్యాయమూర్తి రే. తన తీర్పులో ఈ క్రింది విధంగా పేర్కొన్నారు:– ఈవాదనయొక్క చెల్లుబాటును నిర్ణయించుటలో (తాత్కాలిక పర్మిట్ అందునుండి వెలువడు వాద నిషేధం సంబంధించి) ఈ దరఖాస్తులు చేయబడిన పరిస్థితులు మరియు వాటి చట్టపరమైన చిక్కులు మరియు వాటికింద ఇవ్వబడిన అనుమతులను పరిశీలించవల్సివుంటుంది. ఈ సంక్షిప్త కోర్టు విచారణలో విశిష్టతకు సంబంధించి ప్రత్యర్థుల వాదనలపై ఏ అభిప్రాయాన్ని వ్యక్తం చేయుట మా ఉద్దేశ్యము కాదు. కానీ, సంఘటనల సందర్భము మరియు అందులో వున్నట్టి పరిస్థితుల ఆ క్రమంలో, విచారించదగిన వ్యాజ్యమున్నదనీ నేను సంతృప్తి చెందాను" ఆ తర్వాత ఆయన మాండమస్ రిట్ యొక్క పరిధిని పరిగణించారు మరియు "ఈ క్షణంలో " ప్రతివాదులకు , సమానంగా అనుకూలమైన ప్రయోజనకరమైన మరియు ప్రభావవంతమైన ప్రత్యామ్నాయ పరిష్కారం లేదను నిర్ణయానికి వచ్చారు, ఎందుచేతనంటే సివిల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 80 కింద , అరవైరోజుల కాలం గడిచిననాటికిగాని ప్రతివాదులు దావాను వేయలేరు మరియు ఈ మధ్య కాలంలో కోర్టుద్వారా రక్షింపబడితే గాని ప్రతివాదులు భారీ వ్యర్థాలతోకూడిన మైనింగ్ లీజు స్వాధీనంలో , వృధా శ్రమ యంత్రాలు మరియు ఇతర వనరులు , అత్యంత విలువైన యంత్ర సామగ్రి సరిచేయలేని , పరిహారము డబ్బు ద్వారా పరిష్కరింప వీలుకాదు. అందువలన ధర్మాసనం 2వ తేదీ ఆగస్టు 1951 లో ఒక ఉత్తర్వును జారీచేసింది అది ఈ క్రింది విధంగా నేటినుండి మూడునెలల వరకు లేదా వారి (ప్రతివాదులు) చే ఉద్దేశించబడుతున్న దావా వేసిన ఒకవారం తర్వాతవరకు , ఏది ముందైతే అది ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వము , అంశములో వున్న గనుల ప్రాంతమునుండి పిటిషనర్ల యొక్క స్వాధీనమునకు భంగం కల్గించుటనుండి నిరోధించబడినారు మరియు ఆ తర్వాత ఉత్తర్వు ప్రభావం ఉండదు. ఆ పేర్కొన్న కాలంలో గనులలో ఎలా పనులు చేయాలో , వారు తదుపరి ఆదేశాలిచ్చారు. తీర్పుచివరిలో, పైన చెప్పినట్లుగా పరిమితం చేయబడింది" నరసింహం జె. పేర్కొన్నారు. "ఫలితంగా పిటిషన్లు పాక్షికంగా అనుమతించబడ్డాయి , ప్రధాన న్యాయమూర్తి తీర్పులోని ఉత్తర్వుతో అంగీకరించారు, ప్రస్తుత ప్రతివాదులు దావా వేయగలరుకనుక , ఆర్టికల్ 226 క్రింద అధికారమును వినియోగించుటకు తాను ఇష్టపడనప్పటికీ , సి పి సి సెక్షన్ 80 దృష్ట్యా అనివార్యమైన నష్టం జరుగవచ్చును, ఫలితంగా ప్రతివాదులకు పూడ్చలేని నష్టం వాటిల్లవచ్చును , అందువలన ప్రధాన న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నట్లుగా ఉత్తర్వు ఉండాలని అయిన అంగీకరించారు. తన తీర్పు ముగింపులో ఆయన ఈ విధంగా పేర్కొన్నారు: " అయితే ఈ తీర్పులోని పరిశీలనలను సివిల్ కోర్టు పరిశీలనల ఉత్పన్నమయ్యే ఏదైనా ప్రశ్నకు ముందస్తు తీర్పుగా తీసుకోరాదని స్పష్టంగా నొక్కి చెప్పాలి ,

పిటిషనర్లు రెగ్యులర్ దావా వేసి కోర్టునుండి మధ్యంతర ఉపశమనంకోసం , తాత్కాలిక నిషేదం , రిసీవరు నియమకాలు లేక ఇతర మార్గాలలో , అటువంటి దరఖాస్తు చేస్తే , పిటిషనర్లకు ప్రాధమికంగా విచారణకు కేసు వుందా అనే ప్రశ్నలు , అటువంటి దావా నిర్వహించబడుతుందా అనుకూలతయొక్క సమతుల్యత (బ్యాలన్స్ ఆఫ్ కన్వినియన్స్) కొరకు కౌలులో వున్న ఆస్తి దావా ముగిసేవరకు వారి స్వాధీనంకొరకు అనుమతించబడాలి మరియు ఇతర అనుబంధ విషయాలన్నిటినీ , ఈ తీర్పులోని పరిశీలనవలన ప్రభావితంకాకుండా, సంబంధిత కోర్టు పరిష్కరించాలి. ఈ పరిశీలనని ఆర్టికల్ 226 క్రింద తాత్కాలిక ఉపశమనం మంజూరు చేయు పరిమిత ప్రయోజనం కొరకు చేయబడినవి మరియు, భవిష్యత్ వ్యాజ్యాల్లో కక్షిదారునిగాని లేక కోర్టునుగాని ఇబ్బంది పెట్టడానికి చేయబడలేదు."

ఆ తర్వాత ఆగస్టు 2వ తేదీ ఉత్తర్వుపై , ఒరిస్సా ప్రభుత్వం అప్పీలు చేసుకొనేందుకు వీలుగా ఈ ఉత్తర్వు అమలుపై స్టే విధించాలని దరఖాస్తు చేసుకున్నట్లుగా తెలుస్తుంది. అదే న్యాయమూర్తి , ఆగస్టు 6వ తేదీన , ఉత్తర్వు అమలును 15 రోజులు నిరోధిస్తూ ఈ క్రింది విధంగా గమనించారు: "ఉత్తర్వు (02-08-1951) యొక్క ప్రభావం , వారికి (అప్పీళ్లలోని ప్రతివాదులు) , పిటిషనర్లు ఏ పరిహారము లేకుండా వున్న కాలానికి కొంత మధ్యంతర ఉపశమనం తప్ప , పిటిషన్లు స్వీకరించడానికి లేక మాండమస్ రిట్ జారీ చేయడానికి మేము ఇష్టపడుటలేదు." ఒరిస్సా రాష్ట్రము మా ముందు అప్పీలుతో వచ్చారు , ఇరుపక్షల వాదనలు విన్న తర్వాత , హైకోర్టుయొక్క ఉత్తర్వును కొనసాగించలేమను నిర్ణయానికి వచ్చారు. ఆ ప్రకారంగా , 15వ అక్టోబర్ లో , మేము ఈ క్రింది ఉత్తర్వును జారీ చేసినాము. "ఈ అప్పీళ్లు స్వీకరించబడ్డవి మరియు ప్రతీ కేసులోని హై కోర్టు ఉత్తర్వు రద్దు చేయబడింది. పిటిషన్లలో హైకోర్టు ఎటువంటి ఉత్తర్వులు జారీ చేయనందువలన , మరియుపిటిషన్లలో ఏ ఇతర ఉత్తర్వు జారీ చేయటానికి సుముఖంగా లేదని చెప్పినందువలన , పిటిషన్లు కొట్టివేయబడినవి. ప్రతివాదులు అప్పీళ్లలో ఖర్చులను భరించాలి. మేము మా కారణాలను తర్వాత ఇస్తాము." ఇవి మా కారణాలు:

భారత రాజ్యాంగము , ఆర్టికల్ 226 ఈ క్రిందివిధంగా:-

ఆర్టికల్ యొక్క భాష ప్రకారం , రిట్ లు లేక ఆదేశాలు జారీ చేయడం రాజ్యాంగంలోని పార్ట్-III (ప్రాధమిక హక్కులు) ఉల్లంఘించబడిందనే దానిపై నిర్ణయంపై మాత్రమే కోర్టు ఆధారపడలేదు. ఏ ఇతర ప్రయోజనంకోసమైన అది రిట్లు , లేక అటువంటివే ఆదేశాలుకూడ జారీ చేయవచ్చును. దానికి ముందు ఈ సందర్భంలో ఆర్టికల్ 226 యొక్క ముగింపు పదాలను చదవాల్సి

ఉంటుంది. అందువలన , ఈ ఆర్టికల్ క్రింద , న్యాయస్థానంయొక్క అధికార పరిధిని అమలు చేయడానికి హక్కుయొక్క ఉనికి పునాది. అప్పీలుకు వచ్చిన ఒరిస్సా హై కోర్టు తీర్పులో పార్టీల హక్కులకు సంబంధించి ఏ నిర్ణయము చేయలేదు. వాస్తవానికి , వారు తమ పరిశీలనలను , ఏవిధంగానూ పిటిషన్లలో లేవనెత్తిన పార్టీల హక్కులు లేదా వివాదంలోని దేనినైనా నిర్ణయించడానికి చేది పరిగణించరాదని స్పష్టంగా పేర్కొన్నారు. సివిల్ ప్రొసీజర్ కోడ్ లోని సెక్షన్ 80 ఆవశ్యకత కారణంగా ప్రస్తుత ప్రతివాదులు కనీసం అరవైరోజులపాటు ప్రతివాదులు ప్రభుత్వంపై దావా వేయలేకపోయారని ఈ వ్యవధిలో ప్రతివాదుల స్థానానికి భంగం కల్గించరాదని మొత్తం తీర్పు తెలుపుతుంది మరియు ఆ ప్రకారంగా కోర్టు 2వ తేదీ ఆగస్టు , 1951 నాటి తన ఉత్తర్వు ద్వారా కోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఆగస్టు, రిండవ తేదీ ఉత్తర్వు ద్వారా మంజూరు చేయాలనుకుంటున్న ఉపశమనం యొక్క స్వభావంపై ఏమైనా సందేహం ఉంటే, అదే న్యాయమూర్తులు తమ ఉత్తర్వు ద్వారా ఖచ్చితంగా స్పష్టం చేశారు. అందులో వారు , ఈ ఆదేశాలు తప్ప , ఏ ఇతర ఉత్తర్వును , ఈ పిటిషన్లలో ఇవ్వడానికి సిద్ధంగా లేరని పేర్కొన్నారు. ఫలితంగా , పార్టీల హక్కులపై విచారించి , నిర్ణయించడానికి న్యాయమూర్తులు తిరస్కరించారు మరియు ప్రస్తుత ప్రతివాదులు దాఖలు చేయ ప్రతిపాదించు దావాలో, దాని నిర్ణయాన్ని నిలుపదలలో వుంచి వారు అటువంటి దావా వేసేవరకు మధ్యంతర ఉపశమనానికి ఆదేశించారు. మధ్యంతర ఉపశమన స్వభావంలో ఆదేశాలు కల , 2, ఆగస్టు, 1951 ఉత్తర్వు జారీచేయుట ద్వారా , పిటిషన్లు పూర్తిగా పరిష్కరించబడినవి మరియు పరిష్కారానికి పెండింగులో వుంచబడలేదు. ఈ ఆదేశాలు ఈ పిటిషన్లలో కోర్టు జారీ చేసిన తుది ఉతర్వును పొందుపర్చినని ఈ పిటిషన్లపై ఎటువంటి తుది ఉత్తర్వులు జారీ చేయబడలేదను కారణంగా అప్పీళ్ల నిర్వహణ యోగ్యతపై ప్రాథమిక అభ్యంతరం లేవనెత్తబడింది. ఈ ఉత్తర్వులతో పిటిషన్లు అంతిమంగా పరిష్కరించబడ్డాయను కారణంగా ఆ అభ్యంతరము విఫలమవ్వా ల్సిందే, ఈ పిటిషన్లను సంబంధించి ఇంకా చేయాల్సింది ఏమీ లేదు. ఉద్దేశించిన దావా ను దాఖలు చేసిన మూడు నెలలు లేక ఒక వారానికి పరిమితంకాగల ఉత్తర్వు యొక్క అమలు, ఉత్తర్వును అంతిమం కావడానికి నిరోధించదు.

కేసుయొక్క పరిస్థితులలో , ఆర్టికల్ 226 క్రింద అటువంటి ఉత్తర్వులు జారీ చేయుటకు కోర్టుకు అధికారపరిధిలేదని , అప్పీలుదారుని పక్షమున అభ్యర్ధించబడింది. ఆర్టికల్ 226 కింద ఒక పిటిషన్ ను అంతిమంగా పరిష్క రించేముందు , యధాస్థితిని కొనసాగించే ఉద్దేశ్యంతో కోర్టు మధ్యంతర ఉపశమనం తరహా ఉత్తర్వులిచ్చినటువంటి కేసు ఇది కాదు. మాండమస్ రిట్ లేదా అటువంటి తరహా ఆదేశాలు ఇవ్వదగిన కక్షిదారుల హక్కులను నిర్ణయించుటనుండి తాను

మానుకున్నట్లు కోర్టు స్పష్టంగా పేర్కొన్నపుడు , ఆర్టికల్ 226 కింద మాత్రమే మధ్యంతర స్వభావంగల ఉపశమనం మంజూరు చేయవచ్చునా అను ప్రశ్నను మనం నిర్ణయించాల్సి వుంటుంది. హైకోర్టు ఇవ్వాలని ఆదేశించినట్లుగా , మధ్యంతర ఉపశమనం ఇచ్చే ప్రయోజనానికి ఏకైక మరియు అంతిమ ఉపశమనంగా ఆర్టికర్ 226 ను వుపయోగించరాదని మా అభిప్రాయము. సివిల్ ప్రొసెజర్ కోడ్ సెక్షన్ 80 యొక్క నిబంధనలను తప్పించుకొటానికి మాత్రమే ఉత్తర్వులు ఇవ్వబడినవి మరియు ఇది ఆర్టికల్ 226 యొక్క పరిధిలోలేదని మా అభిప్రాయము. ఒక దావాలోగానీ , లేక కోర్టు చర్యలలో గాని అతని హక్కుల తుది నిర్ణయానికి అందుబాటులో వుండు ప్రధాన ఉపశమనానికి సహాయకారిగాను మరియు అనుబంధంగానీ మాత్రమే ఒక మధ్యంతర ఉపశమనము మంజూరు చేయవచ్చును. పిటిషనర్లకు అనుకూలమైన లేదా తగిన పరిహారాలు ఏ లేవని కోర్టు అభిప్రాయపడితే , కేసుయొక్క విశిష్టతలపై విచారించి, ఒక మాండమస్ రిట్ లేక అటువంటి స్వభావంగల ఆదేశాలకు అర్హత కల్గించునటువంటి వారి హక్కుల ఉల్లంఘన జరిగినట్లు నిరూపించుటలో పిటిషనర్లు సఫలమైనట్లయితే , అటువంటి నిర్ణయం పెండింగులో వుండగా యధాస్థితిని కొనసాగింపుకు తగిన మధ్యంతర ఉత్తర్వు ఇచ్చి వుండవచ్చును. కానీ , పార్టీల హక్కులను నిర్ణయించుటను తిరస్కరించినపుడు మరియు సివిల్ దావా లో , మరింత సక్రమంగా దర్యాప్తు చేయాలని స్పష్టంగా చెప్పినప్పుడు , అటువంటి దావా దాఖలును సులభతరం చేసే ఉద్దేశ్యంలో , రాజ్యాంగములోని ఆర్టికల్ 226 కింద , తాత్కాలిక ఇంజంక్షన్ వంటి ఆదేశాలను జారీ చేయజాలదు. మా అభిప్రాయంలో , ఆర్టికల్ 226 యొక్క భాష అటువంటి చర్యను అనుమతించదు. ఈ క్లుప్తమైన ఆధారం కారణంగా , ఒరిస్సా హై కోర్టు తీర్పును సమర్థించలేము.

అప్పీళ్లు స్వీకరించబడినవి.

అన్ని అప్పీళ్లలో అప్పీలుదారుల ఏజంటు: పి.ఏ. మెహతా

కేసు నెం.300 లో ప్రతివాది ఏజంటు: ఎస్.పి. వర్మ

కేసు నెం.301 మరియు 304 లలో ప్రతివాది ఏజెంటు: గనపత్ రాయ్

కేసు నెం. 302 మరియు 303 లో ప్రతివాది ఏజెంటు: పి.కె.చటర్జీ